**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

**MANA VAARTHA**

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana సంపుటి:1, సంచిక:189 | volume: 1, Issue:189 | శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ప్రధాని ప్రసంగం లేకుండానే ధన్యవాద తీర్మానం ఆమోదం




**న్యూఢిల్లీ:**గతంలో ఎన్నడూ లేని విధంగా గురువారం లోక్‌సభలో ప్రధానమంత్రి ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభ ఆమోదించింది. సాధారణంగా ఈ తీర్మానంపై ప్రధానమంత్రి మాట్లాడటం ఆనవాయితీగా వస్తున్నప్పటికీ, ఈసారి ఆ ప్రక్రియ జరగకపోవడం రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీసింది. ప్రధాని నరేంద్ర మోదీపై దాడి చేసేందుకు ప్రణాళిక రూపొందిందన్న సమాచారంతోనే సభను వాయిదా వేసినట్లు లోక్‌సభ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. లోక్‌సభలో ప్రధాని ప్రసంగించే సమయంలో ఆయనను చుట్టుముట్టి దాడి చేసేందుకు ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ప్లాన్ చేసినట్లు భద్రతా సంస్థలకు సమాచారం అందినట్లు పేర్కొన్నాయి.ఈ సమాచారం నేపథ్యంలో భద్రతాపరమైన ప్రమాదాలను నివారించేందుకు బుధవారం సభను వాయిదా వేయాలని స్పీకర్ నిర్ణయించినట్లు సమాచారం. ప్రధాని ప్రసంగించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, పరిస్థితుల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సభా కార్యకలాపాలను నిలిపివేసినట్లు లోక్‌సభ వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ప్రధాని ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఆమోదం పొందడం పార్లమెంటరీ చరిత్రలో అరుదైన ఘటనగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భద్రతా హెచ్చరికల నేపథ్యంలో తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## టాటా ఎయిర్‌బస్ తయారీ సైనిక విమాన డెలివరీకి మోదీ హాజరు అవకాశం



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది రెండో అర్ధభాగంలో టాటా-ఎయిర్‌బస్ వడోదర అసెంబ్లీ లైన్‌లో తయారైన సైనిక రవాణా విమానాన్ని రక్షణ మంత్రిత్వ శాఖకు అప్పగించే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశముందని ఎయిర్‌బస్ అంతర్జాతీయ అధ్యక్షుడు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు వౌటర్ వాన్ వెర్ష్ తెలిపారు. బుధవారం సింగపూర్ ఎయిర్ షో సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, భారతదేశంలో తయారీ సామర్థ్యాలను మరింత విస్తరించే దిశగా ఈ ప్రాజెక్టు కీలకమని పేర్కొన్నారు. వడోదరలోని టాటా-ఎయిర్‌బస్ అసెంబ్లీ కేంద్రం ద్వారా భారత రక్షణ రంగంలో స్వదేశీ తయారీకి గణనీయమైన ప్రోత్సాహం లభించనుందని తెలిపారు. ఈ సైనిక రవాణా విమానాల తయారీతో భారతదేశ రక్షణ రంగంలో ఆత్మనిర్భరత మరింత బలపడుతుందని, అంతర్జాతీయ సరఫరా గొలుసులో భారత్ కీలక భాగస్వామిగా ఎదుగుతోందని వౌటర్ వాన్ వెర్ష్ అన్నారు. రక్షణ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో ఈ విమానాలు రూపొందించబడుతున్నాయని వివరించారు. టాటా-ఎయిర్‌బస్ భాగస్వామ్యంతో భారత్‌లో రక్షణ విమానాల తయారీకి కొత్త అధ్యాయం మొదలవుతోందని, ఈ డెలివరీ కార్యక్రమం భారత రక్షణ తయారీ రంగానికి మైలురాయిగా నిలవనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ట్యూషన్ నుంచి వస్తున్న బాలికపై సామూహిక అత్యాచారం



**భువనేశ్వర్:**ఒడిశాలోని బోలంగీర్ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ట్యూషన్ నుంచి ఇంటికి వెళు న్న 15 ఏళ్ల బాలికను ఆరుగురు బాలురు అడ్డుకుని, ఒకచోటకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ నేరాన్ని వీడియోగా చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం కలకలం రేపింది. తురైకేలా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన ఆ బాలిక 9వ తరగతి చదువుతోంది. గత ఏడాది డిసెంబర్ 27న ట్యూషన్ ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, ఆరుగురు బాలురు ఆమెను అడ్డుకుని బలవంతంగా ఒకచోటకు తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఈ ఘటనను ఎవరికీ చెప్పొద్దంటూ ఆమెను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల నిందితులు ఆ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పంచుకోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న బాలిక తండ్రి ఫిబ్రవరి 3న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి, ఆరుగురు బాలురను అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన 17 ఏళ్ల బాలుడిని వయోజనుడిగా పరిగణించి విచారణ జరపాలని కోర్టును కోరనున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు.

## నల్లగొండలో కాంగ్రెస్ రోడ్‌షోకు విశేష స్పందన



**నల్లగొండ:**నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. ఈ రోడ్‌షోలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నలభై ఎనిమిది డివిజన్లలో కాంగ్రెస్ కార్పొరేటర్లు గెలిస్తే, పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి వేగవంతమైన అభివృద్ధి సాధిస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని చెప్పారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. నల్లగొండ ప్రజలు చైతన్యవంతులని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్‌ను వెనక్కి తీసుకోవాలి



**హైదరాబాద్:**బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రపంచ ప్రఖ్యాత లిహార్వర్డ్ యూనివర్సిటీకి లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి లిలిరేవంత్ రెడ్డిలికి ఇచ్చిన సర్టిఫికెట్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తాను హార్వర్డ్ యూనివర్సిటీకి ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి పంపినట్లు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికీ లేనన్ని క్రిమినల్ కేసులు ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన వ్యక్తికి ఇలాంటి సర్టిఫికెట్ ఇవ్వడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. దాదాపు 50 రోజులు జైలులో గడిపిన నేపథ్యం ఉన్న నాయకుడికి అకడమిక్ స్థాయి గుర్తింపు ఇవ్వడం అనుచితమని ఆరోపించారు. ప్రస్తుతానికి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పలు కుంభకోణాలకు పాల్పడుతున్నారని, తెలంగాణ ప్రజలపై ప్రతీకార రాజకీయాలు చేస్తున్నారని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులపై ప్రతి వేదికలో అభ్యంతరకరమైన భాషను ప్రయోగిస్తున్నారని, ఇలాంటి నాయకత్వం 21వ శతాబ్దానికి తగదని వ్యాఖ్యానించారు. ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉ ండి ఉండరని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర రాజకీయాల్లో చర్చ మొదలైంది. హార్వర్డ్ యూనివర్సిటీ ఈ విజ్ఞప్తిపై ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సు హత్య



**భోపాల్:**మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ నర్సును గుర్తుతెలియని వ్యక్తి గన్‌తో కాల్చి హత్య చేశాడు. షాగఢ్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న 25 ఏళ్ల దీప్‌శిఖా చదర్ ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయింది. బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో దీప్‌శిఖా నైట్ డ్యూటీ కోసం ఆసుపత్రికి చేరుకుంది. విధుల్లో చేరేందుకు సిద్ధమవుతుండగా ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద ఆమెపై దాడి జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి ఆమెను కిందకు తోసి గన్‌తో మూడు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర రక్తస్రావంతో దీప్‌శిఖా అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. ఈ హత్యకు జబల్‌పూర్‌లోని కటంగి పటాన్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడే కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అతడు దీప్‌శిఖా నివసిస్తున్న షాగఢ్ ప్రాంతంలోనే తన స్నేహితుడితో కలిసి ఉంటున్నట్టు సమాచారం. నిందితుడు, దీప్‌శిఖా మధ్య పరిచయం ఉ ందని, పెళ్లి కోసం అతడు ఒత్తిడి చేయగా ఆమె నిరాకరించడంతోనే ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నామని, నిందితుడి అరెస్టు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## భరత నాట్యంలో అంతర్జాతీయ అవకాశం పొందిన బాణవత్ మమత



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 5** గడుకోల్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో భరతనాట్యంలో అంతర్జాతీయ అవకాశం పొందిన గడుకోలు విద్యార్థినికి సన్మానం గ్రామపంచాయతీ పాలకవర్గం గడుకలు గ్రామానికి చెందిన బాణావత్ మమత కామారెడ్డి లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదువుతున్న ఎస్సిసి విద్యార్థి తనకంటూ ఎలాంటి గురువు లేదు అని తన ప్రతిభతో యూట్యూబ్లో చూసి భరతనాట్యం నేర్చుకున్నానని తెలిపింది. జనవరి 29న చత్తీస్గఢ్లో రాష్ట్రంలో నిర్వహించిన భరతనాట్యం వేడుకల్లో అద్భుతమైన నృత్య ప్రదర్శన తో ఆమె అంతర్జాతీయ పోటీలకు సెలెక్ట్ కావడం గ్రామానికి గర్వకారణం ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్రలతశంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మరియు వార్డ్ మెంబర్లు తలారి హేమంత్, కోమటి గంగాధర్,భూక్యగంగాధర్,అరిగెలసావిత్రి, బాణావత లక్ష్మి, గుద్దేటి లక్ష్మి, సోసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చిలుక శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాశ్వత ఆధార్ సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:05** ఎల్లారెడ్డి పేట్ మండల్ రాచర్ల గొల్లపల్లి,లో శాశ్వత ఆధార్ సెంటర్ ను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, మాట్లాడుతూ మండల ప్రజలు ఆధార్ సెంటర్ ఉ పయోగించుకోవాలని ఆయన కోరారు,చాలా రోజుల నుండి ఎల్లారెడ్డిపేట మండలంలో శాశ్వత ఆధార్ సెంటర్ లేకపోవడంతో సిరిసిల్ల, కామారెడ్డి హైదరాబాద్, లాంటి పట్టణాలకు వెళ్లి ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు ఆధార్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేవారు కానీ గురువారం గొల్లపల్లి లో ఆధార్ సెంటర్ ప్రారంభం కావడంతో ఇట్టి ఇబ్బందులు మండల ప్రజలకు తొలగనున్నాయి, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గొల్లపల్లి ఉపసర్పంచ్ పొన్నాల మణెమ్మ, ఆధార్ సెంటర్ నిర్వాహకులు కూర రవి, వైశ్య సంఘం నాయకులు చేపూరి రాజేశం, వార్డు సభ్యులు గొర్రె మల్లేష్ యాదవ్, గాంతుల సతీష్ యాదవ్, ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీల మద్దతుతో గెలిపు దిశగా తుమ్మేటి పాండు....

**-భువనగిరి మున్సిపాలిటీ చరిత్రలో ఒక కొత్త అధ్యాయనం సృష్టించనున్న 14 వార్డు అభ్యర్థి...**
**-వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా...**
**-14 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తుమ్మేటి పాండు యాదవ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05** యాదాద్రి భువనగిరి జిల్లా




భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తుమ్మేటి పాండు యాదవ్ అన్ని పార్టీ నాయకుల మద్దతుతో భువనగిరి పట్టణ 14వ వార్డు నుండి పోటీలో ఉన్నానని ఈనెల 11న జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా గురువారం రోజు తన భార్య లావణ్య కుటుంబ సభ్యులతో కలసి వార్డులో విశృత ప్రచారాన్ని నిర్వహించారు. 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బ్యాలెట్ పేపర్ లో ఉన్న సీరియల్ నెంబర్ 2పై ఉన్న ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని , వార్డులో పెన్షన్లు రానివారికి వచ్చేలా కృషి చేస్తానని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అన్నింటిని వార్డులో ఉన్న అర్హులందరికీ అందేలా చూస్తానని ఈ సందర్భంగా నాకు మద్దతు తెలుపుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ , భారత రాష్ట్ర సమితి , భారతీయ జనతా పార్టీ , సిపిఐ , సిపిఎం ఇతర పార్టీల మద్దతుతో మీ ముందుకు వస్తున్నానని వార్డు ప్రజల వద్దకు స్వతంత్ర అభ్యర్థి తుమ్మేటి పాండు లావణ్య కుటుంబ సభ్యులు వెళ్లి ఓటర్ మహాశయులను తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గోమరి సుధాకర్ రెడ్డి , గోమరి మోహన్ రెడ్డి , గోమరి పద్మారెడ్డి , అంకర్ల వెంకటేష్ , జగదీష్ , తుమ్మేటి చంద్రయ్య , మర్రి పాండు యాదవ్ , గణేష్ యాదవ్ , ఎం. గణేష్ , టి.మహేష్ , కే. నరసింహ , రాఘవేంద్ర రెడ్డి వార్డు ప్రజలు ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంటింటి ప్రచారం చేసిన సిపిఐ పార్టీ



**గజ్వేల్ ఫిబ్రవరి 5 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ తమ కార్యకర్తలతో కలిసి 7 9.10.13. వార్డులలోఅభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తూ కంకి కొడవలు గుర్తుకు ఓటేసిచేయడం తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది ఈ సందర్భంగా మీడియా సమావేశం లోమాట్లాడుతూ మల్లన్న సాగర్ లో అనేక సమస్యల పైన పోరాడిన పార్టీ సిపిఐ పార్టీ 2013 చట్టం ప్రకారం భూనిర్వాసులకు నష్టపరిహారం ఇవ్వాలని అనేకసార్లు ధర్నాలు రాస్తారోకులు నిర్వాసితులతో కలిసి పోరాటం చేయడం జరిగింది ఆ పోరాటంలో అనేకసార్లు పోలీసులతో లాటి దెబ్బలు తిని కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్లడం జరిగింది కాబట్టి భూనిర్వాసుల సమస్యలుతీరాలంటే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది మాఅభ్యర్థులను గెలిపిస్తే ఇంకా పెండింగ్లో ఉన్న ఒంటరి మహిళలకు ప్యాకేజీలు గాని 18 ఇయర్స్ ప్యాకేజీలు గాని ఇండ్లు రిజిస్ట్రేషన్ గానీ ఇంకా ఇండ్లు రాని వారికి ఇండ్లు గాని బై నెంబరు గాని వీటి అన్నిటి పైన ప్రజల పక్షాన నిలబడిప్రభుత్వంతో పోరాడి ప్రజలకు ఇప్పిస్తామన్నారు జిల్లా కార్యవర్గ సభ్యుడు బట్టు దానంత రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రజలకు భూనిర్వాసులకు చేసింది ఏమీ లేదని బిజెపికి ఓటు వేస్తే అభివృద్ధి శూన్యమని కోరాడు కాబట్టి తమ అభ్యర్థులను గెలిపించాలని కోరాడు ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండలవనేశు పట్టణ కార్యదర్శి స్వర్గం రాజేశంశివలింగ కృష్ణ పార్టీ నాయకులు మొట్ట శీను కొండ కింది పోచయ్య గూడూరు యాదమ్మ పోతుల శంకరయ్య పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## రోడ్డుకు ఇరు వైపుల ముళ్ల పొదలు, వాహన దారులకు ఇబ్బందులు



**చందుర్తి , ఫిబ్రవరి 05 , మన వార్త.** చందుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని రోడ్డుకు ఇరువైపులా (కాగితం పూలు ) ముళ్ల పొదలు దర్శనమిస్తున్నాయి. రోడ్డుకు రెండు వైపులా చూడడానికి అందంగా ఉన్న, మొక్కలు ఏపుగా పెరిగి, మూలమలుపుల వద్ద ప్రమాదకరంగా మారాయని పలువురు స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక రోడ్డు ప్రమాదాలు జరిగాయని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారి అయినందున ఈ రహదారి మీదు గా ప్రయాణికులు చందుర్తి మండల కేంద్రం తదితర ప్రాంతాలకు నిత్యం వేలల్లో ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు. రోడ్లకు ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు తొలగించాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.


## 7,18 వార్డులలో భువనగిరి ఎమ్మెల్యే జోరుగా ప్రచారం...



**-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి...**
**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా గురువారం రోజు భువనగిరి పట్టణంలోని స్థానిక 7 , 18 వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కుక్కదువు పద్మ సోమయ్య ల గెలుపు కోరుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వార్డులలోని ప్రతి గడప గడపకు కలియ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రవేశ పెడుతున్న అనేక పథకాలను వార్డులో ఉన్న ఓటర్ మహాశయులకు వివరిస్తూ మీమీ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభ్యర్థించారు. సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలను మీమీ వార్డులలో మీరు గెలిచిన తర్వాత అందరికీ అందేలా చూడాలని , వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డు సమస్యలను పరిష్కరించాలని వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులుగా నిలబడిన సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం...



**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...**

**రామాయంపేట ఫిబ్రవరి 5 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ అన్నారు, మున్సిపల్ రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని 11వ వార్డు అభ్యర్థి డాకి శ్యామల స్వామి, 12వ వార్డు అభ్యర్థి పోచమ్మల నవనీత గణేష్ లతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో పాల్గొన్న ఆయనకు సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకుపోయారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనశీపల్లి రోహిత్ కౌన్సిలర్ అభ్యర్థి గజవాడ నాగరాజు లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామాయంపేట మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని హరీష్ రావు రామాయంపేట మున్సిపాలిటీని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో రామాయంపేట మున్సిపాలిటీని అభివృద్ధి పరచడం జరుగుతుందని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 35 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి మాజీ జడ్పిటిసి సరాఫ్ యాదగిరి, ఇన్చార్జిలు మనోజ్ కుమార్, సుధాకర్, సిద్ధిరాములు, రమేష్, లింగం గౌడ్, బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు.

## పదవ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్త...



**రామాయంపేట ఫిబ్రవరి 5 ( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మున్సిపల్ పట్టణంలో ఈనెల 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారాలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి, పదో వార్డుల కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్త ప్రచారంలో దూసుకుపోతున్నారు తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు, ఇంటింటికి తిరుగుతూ మహిళలను బొట్టుపెట్టి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే 12 వార్డులలో సైతం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని వారన్నారు, గత పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఎన్నను నిర్మించడం జరిగిందని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పదవ వార్డు అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి, ఎనిశెట్టి అశోక్ గుప్తా, నిజాంపేట మాజీ ఎంపీపీ సిద్ధిరాములు, నిజాంపేట మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లింగం గౌడ్, యాద నాగరాజు గుప్తా, చింతల యాదగిరి, స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసేవతో పాటు పరుగుల్లోనూ ప్రావీణ్యం..




**-మారథాన్‌లలో రాణించిన కానిస్టేబుల్ బండ అనిల్‌కు ఎస్పీ ప్రశంసలు...**

**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి 05 (మన వార్త ప్రతినిధి);** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బండ అనిల్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజాసేవలో ముందుండడమే కాకుండా మారథాన్ పోటీల్లో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన మారథాన్ ఈవెంట్లలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్న బండ అనిల్‌ను గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి,రాష్ట్ర,దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండ అనిల్ కానిస్టేబుల్ మాట్లాడుతూ యొక్క మారథాన్ లో పాల్గొనడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వయసుతో సంబంధం లేకుండా,జాయిన్ రన్నింగ్ వంటివి చేయాలని ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి శారీరకంగా మానసికంగా ఇంకా మేలు జరుగుతుందని,ముఖ్యంగా యూత్ మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం ఇటీవల ముంబాయిలో జరిగిన మారథాన్ పోటిల్లో పాల్గొని 42.2 కిలోమీటర్లు 3 గంటల 26 నిముషాలలో,రాజస్థాన్ రాష్టంలో జరిగిన ఇండియా బాడర్ లో అత్యంత చలిలో 100 కిలోమీటర్లు 14 గంటలలో చేరుకున్నారు. అలాగే కోల్ కత్తా రాష్ట్రంలో జరిగిన మారథాన్ లో పాల్గొని 25 కిలోమీటర్లు 1గంట 56 నిమిషాలలో చేరుకున్నారు ఢిల్లి లో జరిగిన మారథాన్‌లో 21 కిలోమీటర్లను 1 గంట 38 నిమిషాల్లో పూర్తి చేసినట్లు తెలిపాడు.

## పతి గెలుపు కోసం సతిమణి ప్రచారం...

**-కూతురు అల్లుడుతో జోరుగా ప్రచారం చేస్తున్న 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అందే శంకర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం



పరిధిలోని స్థానిక 18వ వార్డులో బిఆర్ఎస్ బల పరిచిన అభ్యర్థి అందే శంకర్ గెలుపు కోరుతూ శంకర్ సతీమణి విజయలక్ష్మి గురువారం రోజు ఉదయం సాయంత్రం ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో 18వ వార్డులో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మరోసారి తన భర్త అందే శంకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని తన బంధు వర్గంతో అనుచరులతో కలిసి వినూత్న ప్రచారం చేస్తూ.. ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ నెంబర్ 2 పై ఉన్న కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులని కోరారు. మరోవైపు తన కూతురు అల్లుడితో కలిసి అందే శంకర్ ప్రతి గడప గడప కలియ తిరుగుతూ వార్డు సమస్యలు తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు మీ ఆశీర్వాదంతో వస్తున్నానని తనను ఈసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని , మళ్లీ వచ్చే మూడు సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వమే రాబోతుందని , ఇప్పటికే పట్టణాలలో పల్లెలలో కారే కావాలి..సారే రావాలని కోరుకుంటున్నారని , కెసిఆర్ నేతృత్వంలో కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందబోతుందని ఈ సందర్భంగా ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము ధూళితో ముడపల్లి బస్టాండ్



**చందుర్తి, ఫిబ్రవరి 05,మన వార్త.**చందుర్తి మండలం ముడపల్లి గ్రామ బస్టాండ్ ముందు భాగంలో పిచ్చి మొక్కలు పెరిగి దీంతో బస్టాండ్ కనిపించని విధంగా మారింది. రాత్రి అయితే చాలు బస్టాండ్ అంధకారంలో మగ్గుతోంది.బస్టాండ్ దుమ్ము, ధూళితో అధ్వనంగా తయారైంది. ప్రయాణికులు ఎండ, వానలకు రోడ్లపైనే నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. బస్టాండ్ ఇకనైనా ప్రయాణికులకు ఉపయోగం లోకి తీసుకురావాలని, ప్రయాణికులు, గ్రామస్తులు, కోరుతున్నారు.

## 20 వ వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి అత్తెల్లి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్ ఫిబ్రవరి 5 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అత్తెల్లి శ్రీనివాస్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 వ వార్డ్ ప్రజలు ఆశీర్వదించాలని స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నామని ఎయిర్ కండిషనర్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు,గతంలో కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఉందని,20 వ వార్డ్ అభివృద్ధి లక్ష్యం అని,మీ కష్టం నా కష్టంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రతి ఒక్కరూ ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో యువకులు 20 వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 5, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా నలుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 04 నలుగురిలో ముగ్గురికి రూ. 31,000/ – జరిమానా , ఒక వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒక వ్యక్తికి రూ. 5,000/- జరిమాన విధించారు.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు.జంగిటి రవీందర్, వయసు 35 , వృత్తి. డీసీఎం డ్రైవర్ నివాసంగోనెపల్లి,చిన్నకోదూరు మండలం సిద్ధిపేట జిల్లా.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమనిప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.పదివేలరూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించివాహనాలునడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడంజరుగుతుందన్నారు.

## నేత్రదానం మహా దానం : నంగునూరి సత్యనారాయణ




**గజ్వేల్ ఫిబ్రవరి 5 మన వార్త ప్రతినిధి** నేత్రదానం మహా దానం కొమరవెళ్ళి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ప్రొద్దుటూరి శ్రీనివాస్ మాతృమూర్తి హనుమమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అనుమతితో లయన్స్ క్లబ్, లోక్ నేత్రా ట్రస్ట్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలు సేకరించారు ఈ సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని, మృతుల ఒకరి నేత్రాలు మరో నలుగురికి కంటిచూపు ఇస్తాయని అన్నారు ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ,నాగేంద్రం, ఆదిములం నారాయణ,రవి, పొద్దుటూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు,డాక్టర్స్,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పొదుపు సంఘం అండగా మృతుని కుటుంబానికి రూ.2 లక్షల బీమా

**–ఎల్కతుర్తిలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత...**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 5 మనవార్త ప్రతినిధి**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం□1 ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.ఎల్కతుర్తి గ్రామానికి చెందిన అంబాల వెంకటస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన సభ్యత్వంతో రెగ్యులర్‌గా పొదుపులు చెల్లిస్తూ వచ్చిన నేపథ్యంలో సంఘం ద్వారా ప్రమాద బీమా మంజూరైంది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆడెపు వీరస్వామి, సమితి అధ్యక్షులు బరీదుల రాజిరెడ్డి, సంఘం పాలకవర్గ సభ్యులు, సమితి సభ్యులు పున్నం చెందర్ తదితరులు కలిసి వెంకటస్వామి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం సభ్యులు, సమితి సభ్యులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇలాంటి పొదుపు సంఘాలు సభ్యుల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తున్నాయని పలువురు ప్రశంసించారు.




## దుబ్బాక మున్సిపాలిటీ 6 వ వార్డు కౌన్సిలర్ గా ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి చిట్టిపాక జ్యోత్స్న కనకరాజు ని భారీ మెజారిటీతో గెలిపించండి...



**–ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్...**

**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 5, మన వార్త ప్రతినిధి**దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరవ వార్డు కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న ధర్మ సమాజ పార్టీ అభ్యర్థి చిట్టి పాక జ్యోత్స్న, కనకరాజు, తరపున వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా పాల్గొన్నారు. వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమ అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 6 వ వార్డులో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మద్దతుతో యువ నాయకురాలు చిట్టిపాక జ్యోత్స్న కనకరాజు,ని పోటీలో నిలపడం జరిగిందని అన్నారు. భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి గడపకిచేరాలని, రాజ్యాంగ ఔన్నత్యాన్ని నిరంతరం బోధిస్తూ, అత్యధిక జనాభా కలిగిన బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం సమస్త రంగాలలో వాటా దక్కాలని పోరాటం చేస్తూ ఎన్నికల బరిలో నిలిచిన ఉన్నత విద్య కలిగిన నాయకురాలు, పూలే, అంబేద్కర్, కాన్షీ రామ్, ఆలోచనతో ఉద్యమిస్తున్న విశారదన్ మహారాజ్ నాయకత్వంలో పని చేస్తున్న చిట్టిపాక జ్యోత్స్న కనకరాజు నిభారీమెజారిటీతోగెలిపించాలని అన్నారు. ఈ సమావేశం లో పార్టీ జిల్లాప్రధానకార్యదర్శి డి బి రాజు, ఉపాధ్యక్షులు చందు నాయకులుకనకరాజు, ప్రశాంత్,మల్లేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డుల నిర్వహణ మరియు ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా చేయాలి..



**జిల్లా కలెక్టర్ కే. హైమావతి..**జిల్లా కలెక్టర్ ఐడిఓసిసమావేశ మందిరంలో ఆర్డీవోలు అన్ని మండలాల తాసిల్దార్లతో అధికారులతో సమావేశం నిర్వహించిగ్రామాలు,మండలాలు డివిజన్ల వారీగా వివిధ రెవెన్యూఅంశాలపైసమీక్షించారు. ముఖ్యంగా భూభారతి దరఖాస్తులు తాసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు గల పెండింగ్ దరఖాస్తులను పరిష్కారించడం ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ చాలాముఖ్యమైనదని అన్నారు. భూ సంబంధిత సమస్యలు ప్రధానంగా ప్రజలు ఎదుర్కొనేసమస్యలలోఒకటిగా ఉంటుందని అన్నారు. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారితనం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంనుపారదర్శకంగాఅమలు చేసి భూ సమస్యలు లేకుండా ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అని అన్నారు. చట్టం ప్రకారం భూభారతి పెండింగ్ దరఖాస్తులపరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చిక్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా దరఖాస్తుల త్వరగా అన్ని స్థాయిలలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొని రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలలో మర్యాదపెరిగేలాచర్యలుతీసుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవిన్యూ అధికారుల ముఖ్యమైన బాధ్యత అని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఓ ఆర్, 1బి తదితర అన్ని రకాల రెవెన్యూ రికార్డులనుపక్కాగానిర్వహించాలనిసూచించారు.త్వరలోనే రెవెన్యూ రికార్డులపై డిప్యూటీ తాసిల్దార్లకు ప్రత్యేక సమీక్షసమావేశంనిర్వహించాలనిసూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓనాగరాజమ్మ,సిద్దిపేట, హుస్నాబాద్ఆర్డీవోలుసదానందం, రామ్మూర్తి, జిల్లాలోని అన్నిమండలాలతాసిల్దారులుఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల గురించి ఆలోచించే వ్యక్తి భట్టి విక్రమార్క



**–మధిరలో కొండబాల కోటేశ్వరరావు ప్రెస్ మీట్...**

**మధిర ఫిబ్రవరి5( మన వార్త)**భావి తరాల గురించి ఆలోచించి నిర్ణయం తీసుకునే గొప్ప మేధావి భట్టి విక్రమార్క అని అన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది అని లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీని గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది అని మధిర అభివృద్ధి కోసం మధిర ప్రజలు ప్రతిఫలంగా కాంగ్రెస్, టిడిపి అభ్యర్థులను గెలిపించాలి కోరారు 22 వార్డుల్లో కాంగ్రెస్ టిడిపి అభ్యర్థులు గెలుపు పొందటం ఖాయం అన్నారు మధిర అభివృద్ధిలో అందరం భాగస్వాములై కాంగ్రెస్ టిడిపిని గెలిపించుకుందాం అన్నారు రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ కాంగ్రెస్ టీడీపీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించా కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామనాథం, రాయల నాగేశ్వరరావు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా తదితర నాయకులు పాల్గొన్నారు

# ఒలంపియాడ్ టాపర్ గా సుహాన్



**శంకరపట్నం:ఫిబ్రవరి05(మనవార్త ప్రతినిధి)** సుచిరిండియా నిర్వహించిన సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ ఒలంపియాడ్ లో టాపర్ గా అంతం సుహాన్ రెడ్డి నిలిచాడు.సుచిరిండియా ఆరు రాష్ట్రాల్లోని ఒకటి నుండి పదో తరగతి వరకు చదివి విద్యార్థులకు ఈ ఒలంపియాడ్ నిర్వహించింది. ఇందులో లక్ష మంది విద్యార్థులు పాల్గొనగా తరగతుల వారీగా టాపర్స్ ను ఎంపిక చేసింది.శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంతం లింగారెడ్డి,మాధవిల కుమారుడు అంతం సుహాన్ రెడ్డి ప్రస్తుతం కరీంనగర్ పారామితా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు.బాల్యం నుండే చదువులో ముందంజలో ఉన్న సుహాన్ రెడ్డి సుచిరిండియా నిర్వహించిన ఈ ఒలంపియాడ్ లో 8వ తరగతి విభాగంలో టాపర్గా నిలవడం విశేషం.ఈ సందర్భంగా ఈ నెల మూడో తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు,ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్,శివాజీ రాజాలు సుహాన్ రెడ్డికి జ్ఞాపికను అందజేసి అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సుహాన్ రెడ్డిని పారామితా పాఠశాలల చైర్మన్ ఈ. ప్రసాదరావు,అంతం తిరుపతి రెడ్డి,అంతం శ్రీనివాస్ రెడ్డి,లేబర్ ఆఫీసర్ ఎ.సత్యనారాయణ రెడ్డి,పోస్ట్ మాస్టర్ ఎ.కృష్ణారెడ్డిలు అభినందించారు.

# వేసవికి ముందే జాగ్రత్తలు




**–అనంతారం గ్రామంలో తాగునీటి వనరుల పరిశీలన..**

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దాడి రాకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి షర్ఫోద్దీన్ ఆదేశాల మేరకు గురువారం ఎంపీఓ శ్రీనివాస్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్,మిషన్ భగీరథ ఏఈ చందు గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకులు,బోర్ వెల్లు,పైప్‌లైన్ల స్థితిని పరిశీలించి ఎటువంటి తాగునీటి కొరత తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు.అవసరమైన మరమ్మతులు,నిర్వహణ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం మాట్లాడుతూ,గ్రామంలో ఒక్క ఇంటికీ తాగునీటి ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని,అవసరమైతే అదనపు నీటి సరఫరా ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకం పేదలకు ఒక భరోసా..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 05 (మన వార్త ప్రతినిధి);**పనుల కొలతల్లో ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సర్పంచ్ జుట్టు శేఖర్,టెక్నికల్ అసిస్టెంట్ పుష్పలత సూచించారు.గురువారం ఇల్లంతకుంట మండల పరిధిలోని పతికుంటపల్లి గ్రామంలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్,టెక్నికల్ అసిస్టెంట్ ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక భరోసా.దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఉపాధి కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు,పని ప్రదేశంలో కూలీలకు కచ్చితంగా నీడ సౌకర్యం కల్పించాల్సిందిగా ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులు కూలీలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## హింది ప్రతిభ పాటవ పరీక్ష టాలెంట్ టెస్టులో విద్యార్థి గోగు కార్తిక మొదటి స్థానం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) ఫిబ్రవరి 5** సిరికొండ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన హిందీ ప్రతిభ పాటవ పరీక్ష (టాలెంట్ టెస్ట్) లో మండల కేంద్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలు పాల్గొనగా మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల&కళాశాల కు చెందిన విద్యార్థి గోగు కార్తీక మొదటి స్థానంలో నిలిచింది.మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల అభినందించారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**పెబ్బేరు.ఫిబ్రవరి05 (మన వార్త ప్రతినిధి)**ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గురువారం పెబ్బేరు ఏఐటియుసి ఆధ్వర్యంలో మహా జన హమాలీ సంఘం భవనం లో హమాలి సంఘం అధ్యక్షులు గాంధి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 12 న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు, సిద్ధి శాంతమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు అయినా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు కార్పొరేటు శక్తుల లాభాలు చేకూర్చడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది కార్మిక వర్గంపై రైతాంగంపై గ్రామీణ వ్యవసాయ కార్మికులపై భారాలు వేస్తున్నది పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకోవచ్చింది దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న చట్టాలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నది చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఈ లేబర్ కోడ్ లు తీసుకువచ్చింది 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చాలని చూస్తుంది అని తెలిపారు. పిఎఫ్ ఈఎస్ఐ చట్టాల్లో అనేక మార్పులు చేసి యజమానుల దయ దక్షిణాలపై కార్మికులు ఆధారపడేలా చేస్తుంది మహిళలను ప్రమాదకరమైన పనులలో రాత్రి వేళల్లో పని మరి చేయించవద్దని గత చట్టాల్లో ఉన్నప్పటికీ నేడు వాటిని రద్దుచేసి రద్దుచేసి పులుసులతో సమానంగా రాత్రింబవలు పనిచేయాలని పద్ధతిని తీసుకువచ్చింది అని పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తా ఉన్నాం. ఈ సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి అధ్యక్షులు గాంధి రాముడు, మన్యం,పెద్దమొగులున్న,చంద్రయ్య,శివ,వెంకటయ్య, కురుమున్న తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 05 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాస్ రావు తో కలిసి భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో గల దేవులవాడ, అర్జునగుట్ట, రావులపల్లి, రాపనపల్లి గ్రామాల భూములు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించడంలో భాగంగా భూసేకరణ సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిపిఓ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మార్వో రవీందర్ రావు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 5**సిరికొండ మండలం న్యవనంది గ్రామంలో జిపిఓ కార్యాలయంను ప్రారంభించిన సిరికొండ మండలం తహసిల్దార్ రవీందర్ రావు మరియు గ్రామ సర్పంచ్ మామిడి కింది దీపా నరేందర్, ప్రారంభించారు. ఉప సర్పంచ్ కర్రోళ్ల గంగాధర్, ఏఎంసి డైరెక్టర్ రిక్క ముత్తన్న, బుస జనార్ధన్, మరియు గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ఇంటింటికి ప్రచారం చేస్తాం



**–లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్....**

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 మన వార్తా ప్రతినిధి**ఆమనగల్ మున్సిపాలిటీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి 3 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అంజలి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి రామునుంతల సర్పంచ్ శీను నాయక్ తో కలిసి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిని కాగితం అని కల్యాణలక్ష్మి' చెక్కులు అటు 'తులం బంగారం' అతీగతి లేదని రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో యూరియా కోసం తెల్లవారుజాము నుంచే అన్నదాతలు రోడ్లపై పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం కళ్లు తెరవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లయినా అందని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు.ఉద్యోగాల భర్తీపై సోయి లేదని.మూడేళ్లలో ఆమనగల్ పట్టణ కేంద్రంలో మేము చేసిన అభివృద్ధి మీ ముందే ఉందని ప్రతి వార్డులో సి.సి.రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించాం అలాగే ఆమనగల్ పట్టణ రూపురేఖలు మార్చాం అన్ని వారన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..



**–సిద్దిపేట పోలీస్ కమిషనర్...**

**–ఎస్ రశ్మీ పెరుమాళ్, ఐపీఎస్...**

**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 5, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) 22 (2) (ఏ) & ( బి), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం ఫిబ్రవరి 7 ఉదయం 6:00 నుండి ఫిబ్రవరి 22 ఉదయం 6 గంటల వరకు ఆమలులో ఉంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వాళ్ల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము.శాంతిభద్రతలపరిరక్షణనిరంతరంశ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలుసహకారంఅందించాలని సూచించడమైనది.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగం పైనిషేధాజ్ఞలు ఫిబ్రవరి 7 ఉదయం 6 గంటల నుండి ఫిబ్రవరి 22 ఉదయం 6 గంటల వరకు ఆమలులో ఉంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఏ), 45 డి బి (ఏ), 65ఎఎ (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ఈమేరకుఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలనిసూచించడమైనది. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వాళ్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి ఎన్ ఎస్, సెక్షన్ 70(ఏ), 70(బి) 70 సీ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడమైనది.

## వాహన తనిఖీలు చేపట్టిన చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్



**చందుర్తి, ఫిబ్రవరి 05,మన వార్త.**చందుర్తి మండలంలోని మూడపెల్లి గ్రామ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, ద్విచక్ర వాహల తనకి ఎస్ ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ట్రిబుల్ రైడింగ్ చేయ్యవద్దని, చేసినచో కేసు నమోదు చేసి జైలుకి తరలిస్తామని వాహనదారులతో అన్నారు.ఓవర్ స్పీడ్ తో చాలా ప్రమాదాలు సంభవిస్థాయన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కష్టంలో అండగా నిలిచిన గ్రామస్తులు



**–రహీంఖాన్ పేటలో కుడుముల పరుశురాం కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ.28,500 విరాళాలు అందజేత...**

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 5 (మన వార్తా ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో కుడుముల పరుశు రాం ఇటీవల మరణం తరువాత,ఆయన కుటుంబానికి గ్రామస్తులు మరియు యువత మానవతా భావంతో అండగా నిలిచారు.కుటుంబం కష్టకాలంలో ఉండగా,గ్రామంలో సేకరించిన విరాళాల ద్వారా రూ.28,500 (ఇరవై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు) మొత్తాన్ని గురువారం గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.కష్టకాలంలో కుటుంబానికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్క దాతకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో సహకారం,సామూహిక బాధ్యతల భావన పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సంధ్య,కముటం రాములు,గడ్డమీది శ్రీనివాస్,కూస రవి,కుశాల్ అంజయ్య,నాగుల సాయి,పెద్ది మారుతి,దొంతి అశోక్,దొంతి రవీందర్,కంకటి ప్రభాకర్,దామ అంజయ్య,కొమ్ము కనకయ్య,రాగుల నరేష్,గాజె కనకయ్య,దొంతి శంకర్,దొంతి స్వామి,కట్ట లచ్చయ,సంగెం ఉషయ్య,దొంతి కిరణ్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 4 వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మర్కంటి వరలక్ష్మీ కనకయ్య



**గజ్వేల్ ఫిబ్రవరి 5 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి మర్కంటి వరలక్ష్మి కనకయ్య గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు, 4 వ వార్డ్ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థి మర్కంటి వరలక్ష్మి కనకయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వారికి మంచి రాజకీయ అనుభవం ఉన్నదని ప్రజాసేవలో నిరంతరం పనిచేసే మర్కంటి వరలక్ష్మి కనకయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి మర్కంటి వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి చెందిందని 4 వ వార్డు అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ఆదర్శవంత వార్డుగా తీర్చిదిద్దడం కోసమే మీ ముందుకు రావడం జరిగిందని 4 వ వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని వార్డులో ఏ సమస్యలు ఉన్న వాటి పరిష్కారం కోసం మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 4వ వార్డులో జోరుగా సాగుతున్న బిజెపి ఇంటింటి ప్రచారం



**గజ్వేల్, ఫిబ్రవరి 5 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డులో గురువారం నాడు భారతీయ జనతా పార్టీ ప్రచారం జోరుగా సాగింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 4వ వార్డులో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో గ్రంథాలయాన్ని పునరుద్ధరిస్తామని, సిసి రోడ్లను మెరుగుపరుస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి వార్డు సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కావున ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కాంగ్రెస్ మారుపేరు..



**–ఇన్చార్జి ప్రణవ్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ అంటే సంక్షేమానికి మారుపేరని,ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరింతగా గడప,గడపకు చేరవేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని 22,19,04 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు.ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను,వాటి ద్వారా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో ప్రజలకు వివరించారు.జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి నా బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి నాయకులను బెదిరిస్తే చూస్తూ సహించేది లేదు...



**–మెదక్ ఎంపీ రఘునందన్ రావు...**

**రామయంపేట ఫిబ్రవరి 5 ( మన వార్త ప్రతినిధి)** కాలేశ్వరం కాలువ ద్వారా బిఆర్ఎస్ లక్షల కోట్లు దోచుకుందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు.మెదక్ జిల్లా రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రఘునందన్ రావు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, రామాయంపేట బైపాస్ నుండి వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభలో పాల్గొన్నారు, రామయంపేట పట్టణానికి చెందిన బాపురెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరడంతో ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ప్రచార కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎంపీ రఘు నందన్ రావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు సత్యనారాయణ గుప్త రామాయంపేట పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ భూమి విక్రహించి డబ్బులు దోచుకుంటుందని మండిపడ్డారు. రామాయంపేట మున్సిపల్ పట్టణం 1985 నుండి నేటి వరకు అంతే ఉ



ందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే రామాయంపేట బైపాస్ రోడ్డు నుండి దామరచెరువు వరకు డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటు ఏర్పాటు చేస్తామని వారు అన్నారు, అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సిద్దిపేట కోమటి చెరువును ఖర్చు చేసి అభివృద్ధి చేశారు రామాయశీ పేట ను దత్తత తీసుకొని మల్లెచెరువుకు 10 కోట్లు కూడా కేటాయించలేదని రామాయంపేట ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను బిఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, ఇటికతో కొడితే గన్నేటి రౌతుతో కొడతామని, గల్లి నుంచి ఢిల్లీ వరకు తరిమి కొడతామని బెదిరింపులు మానుకోవాలని ఆయన హెచ్చరించారు, గజ్వేల్ సిద్దిపేట సిరిసిల్ల పై ఉన్న ప్రేమ మెదక్ నియోజకవర్గంపై ఎందుకు లేదని, మండిపడ్డారు, పద్మాదేవేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి రామాయంపేట ను ఏలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, వెలుముల సిద్ధిరాములు, రామాయంపేట పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, పబ్బా సత్యనారాయణ గుప్తా, గోపిశెట్టి రమణ గుప్తా, చింతల శేఖర్, తో పాటు బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



# 4వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి నన్ను గెలిపించండి



**–చేతి గుర్తుపై మీ ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి....**

**వేములవాడ ఫిబ్రవరి 05 (మన వార్త)** వేములవాడ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థిగా తోట రాజు4 వ వార్డులో ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు వార్డు ప్రజలకు దగ్గరవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని మీ వాడిగా వార్డులో ఉంటూ మీకు సేవ చేస్తానని వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నైనా నాకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని 4వ వార్డు ప్రజల్ని ఈ సందర్భంగా తోట రాజు కోరారు నేను గెలిచిన వెంటనే వార్డు డ్రైనేజీ సమస్యలు కానీ,నీటి సమస్యలు కానీ పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, 4వ వార్డు ప్రజలు పాల్గొన్నారు

# పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ప్రభుత్దవం ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయమని చెప్పారు. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, బీజేపీకి మున్సిపాలిటీలను అప్పగిస్తే పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.పంచాయతీ ఎన్నికల్లో బీజేపీని ఆదరించారు. మేం వెంటనే ప్రధాని వద్దకు వెళ్లి పంచాయతీలకు రూ.259 కోట్లు తీసుకొచ్చినం. ఇయాళే విడుదలైనయి అని చెప్పారు.జమ్మికుంట మున్సిపాలిటీలో బీజేపీ గెలవకపోయినా పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చిన. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 8 కోట్ల 23 లక్షలు అమ్రుత్ ద్వారా 33 కోట్లు, స్వనిధి ద్వారా 4వేల 587 మందికి 8 కోట్ల 45 లక్షలు ఇచ్చినం. మొన్ననే ఖేలో ఇండియా ద్వారా సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం 6 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే పిల్లలందరికీ ఉచితంగా సైకిళ్లు ఇచ్చిన. పరీక్ష ఫీజు చెల్లించిన.సీఎస్సార్, ఎంపీ లాడ్స్ నిధులతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి జమ్మికుంట ఆసుపత్రికి రెండు కోట్లతో మెడికల్ ఎక్విప్ మెంట్స్ తీసుకొచ్చిన. కానీ డాక్టర్లు, ఆశించిన సిబ్బంది మాత్రం లేకపాయే. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించిందన్నారు. మున్సిపాలిటీలు ఈ రోజు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయంటే ప్రధానీ మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని చెప్పారు.పట్టణంలో కిరాయికి ఉండి మరియు ఇల్లు లేకుండా నివాసం ఉంటున్న వారి ఇంట్లో మరణం సంభవిస్తే పెద్దకర్మ నిర్వహించే వరకు సముదాయం (గృహం) నిర్మించి కార్యక్రమాలు జరిపించేలా కృషి చేస్తా. జమ్మికుంట పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటర్నల్ రోడ్లు నిర్మించి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తా.లోతట్టు ప్రాంతాలలో(హౌసింగ్ బోర్డ్, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ ఏరియాలో) మురికి నీరు కాల్వ ప్రాబ్లం లేకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేస్తా. జమ్మికుంటను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా.కేంద్ర నిధులు తీసుకొచ్చి అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తా. పీఎం ఆవాస్ యోజన నిధులు తెచ్చి పేదలందరికీ ఇండ్లు ఇప్పించేందుకు క్రుషి చేస్తా అని తెలిపారు.మాకు మోసాలు చేయడం రాదు. దొంగ హామీలివ్వడం చేతకాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపు మాటలు నమ్మి మీరు మోసపోయారు. అందుకే మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేలు, నిరుద్యోగ భ్రుతి ఇయ్యలే. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఏమిచ్చారు? గాడిద గుడ్డు తప్ప. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయం. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేస్తారు జాగ్రత్త. రెండేళ్లలో ఏమీ చేయని కాంగ్రెస్ నేతలు మళ్లీ మోసపోయి ఓట్లేస్తే మీ బతుకులు బర్బాద్ అవుతాయి. కలిసికట్టుగా ఒక నిర్ణయం తీసుకుని నిధులు తీసుకొచ్చే బీజేపీకే మున్సిపాలిటీలు అప్పగించాలని కోరుతున్నా. పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివ్రుద్ది చేస్తాం. బీజేపీ అభ్యర్థులు గుణవంతులు, నిజాయితీపరులు.... వాళ్ల(కాంగ్రెస్, బీఆర్ఎస్) అభ్యర్థులు ధనవంతులు, అవినీతిపరులు. ప్రజల కోసం మేమంతా జైలుకు పోయినం.... వాళ్లు కబ్జాలు చేసి జైలుకు పోయారు. అందుకే మంచి పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని రెండు చేతులెత్తి మొక్కుతున్నా. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. జమ్మికుంటను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# 10వ వార్డులో మార్పుకు నాంది మోటూట్టల అనూష మహేష్ ప్రజా ప్రస్థానం...



**వేములవాడ ఫిబ్రవరి 05 (మన వార్త)** సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మోటూట్టల అనూష మహేష్ ప్రజా ప్రస్థానం వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో BRS పార్టీ 10వ వార్డు అభ్యర్థిగా మోటూట్టల అనూష మహేష్ ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజల నుంచి విశేష స్పందన పొందుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయన ప్రచారం వార్డులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.నేను వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో తక్షణమే పరిష్కరించాల్సిన రెండు ప్రధాన సమస్యలను గమనించాను. డ్రైనేజీ, పారిశుధ్యం మరియు స్ట్రీట్ లైట్లు. ఈ సమస్యలు నేను గెలిచిన వెంటనే మొదటి పని గా లైట్స్ మరియు డ్రైనేజీ పారిశుధ్య పనులను సత్వరమే చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.రోడ్లు, తాగునీరు, పెన్షన్ కోసం తోడ్పడుతాను మరియు మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని మొట్టాల అనూష మహేష్ పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించిన ఆయన, పార్టీ కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.రాష్ట్రం లో మార్పు కోరుతున్న ప్రజల ఆశలతో BRS మరింత బలపడుతున్నట్టు ఈ ప్రచారం స్పష్టంగా చూపిస్తోంది.

# 7వ వార్డులో జోరుగా పుట్ బాల్ అభ్యర్థి ప్రచారం....

**–వార్డు అభివృద్ధి జరగలంటే గీస మంజుల ఆనంద్ గెలవాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05** భువనగిరి పురపాలక సంఘం ఎన్నికలలో 7వ వార్డు అభివృద్ధికై ఇండిపెండెంట్ అభ్యర్థిని గెలిపించాలని గురువారం రోజు భువనగిరి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని స్థానిక 7వ వార్డు నుండి పోటీ చేస్తున్న గీస మంజుల ఆనంద్ ని గెలిపించాలని వార్డులో ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు దేశాన్ని , రాష్ట్రాన్ని , మున్సిపల్ పట్టణాలను ఏలిన పార్టీలు అభివృద్ధి మరిచి మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపించాలని అనడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటిదాకా పరిపాలన చేసిన పార్టీలు ఎందుకు పట్టణాలను అభివృద్ధి



చేయలేదని ప్రశ్నించారు..? 74వ రాజ్యాంగ సవరణ పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొందని అందులో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ , విద్యా పరిరక్షణ , గృహ నిర్మాణం , రవాణా , మౌలిక వసతులు తీర్చవలసిన బాధ్యత ఆయా స్థానిక సంస్థలపైనే ఉంటుందని తేల్చి చెప్పారని కానీ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు వీటిని గాలికి వదిలేశాయని విమర్శించారు. వార్డులో ఎక్కడ చూసినా రోడ్లు , డ్రైనేజీ , విద్యుత్తు , వీధి లైట్లు లాంటి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని తెలిపారు. ప్రధానంగా 7వ వార్డులో ఎక్కువ శాతం నిరు పేదలు నివసిస్తున్నారని వారందరికీ ఇండ్లు , ఇండ్ల స్థలాలు , ఉపాధి , మురికి కాలువలు , సీసీ రోడ్లు లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని , ఇరుకు రోడ్లతో ప్రమాదాలు కూడా జరుగు తున్నాయని అన్నారు. వార్డులో ఉన్న పలు సమస్యలు పరిష్కారం కావాలంటే నిరంతరం ప్రజలలో ఉండి ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థి గీస మంజుల ఆనంద్ ను ఈనెల 11 న జరగబోయే పురపాలక ఎన్నికలలో పుట్ బాల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డు అభ్యర్థి కుటుంబ సభ్యులు దిడ్డికాడి భరత్ కుమార్ , ఇమ్మడి రాహుల్ , పల్లెపాటి ప్రత్యూష , గోర్ర శివశంకర్ , గౌలికర్ సాయి కుమార్ , గువ్వ సాయి కుమార్ , గాదె సుభాష్ , ఉమారాణి , జ్యోతి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన..



**ఇళ్ళందకుంట,ఫిబ్రవరి05( మన వార్త ప్రతినిధి):** టేకుర్తి గ్రామంలో సైబర్ క్రైమ్‌పై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రూ.436 చెల్లించి లైఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో బ్యాంక్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి హరీష్ రావు

**–గజ్వేల్ 2 వ వార్డ్,3 వ,4,వ 5 వ వార్డుల లో ఎన్నికల ప్రచారం...**

**గజ్వేల్ ఫిబ్రవరి 5 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4,వ వార్డ్ ,5 వ వార్డ్,2 వ వార్డ్,3 వ వార్డ్ లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ వైపు ఉన్నారని,కాంగ్రెస్ బిజెపి ప్రజలకు చేసిన మేలు ఏమి లేదని, 2 వ వార్డ్ లో గోలి మమత సంతోష్,అలాగే 3 వ వార్డ్ లో కాముని మురళి. గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు బి ఆర్ ఎస్ పార్టీదే మున్సిపల్ పీఠం అని ధీమా వ్యక్తం చేశారు వచ్చే 11 తేదీ అందరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకుని కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,నాయకులు రాధాకృష్ణ శర్మ, మాదాసు శ్రీనివాస్,పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..



**–ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**


**జమ్మికుంట, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రైతుబంధు, వృద్ధులకు రూ 4000 పెన్షన్, మహిళలకు రూ 2500 ఆర్థిక సాయం, వడ్లకు రూ 500 బోనస్, తులం బంగారం, బతుకమ్మ చీరలు వంటి హామీలలో ఒక్కటీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు.రైతులకు అవసరమైన యూరియా బస్తాల సరఫరాలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఎన్నికల సమయం దగ్గరపడగానే ప్రజల ముందుకు వచ్చి మాయమాటలతో ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు అప్రమత్తంగా ఉండి, హామీల అమలుపై గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు బకాయిలు, సన్నబియ్యానికి బోనస్ బకాయిలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడం, నిరుద్యోగ భృతి గల్లంతు, విద్యా భరోసా కార్డ్ అమలు కాకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ రెండేళ్లుగా చెల్లించకపోవడం వంటి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ, ఆటో కార్మికులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయలేదన్నారు.జమ్మికుంట పట్టణంలోని 6, 7, 8, 21,5,15, 26, 27, 28, వార్డుల్లో విస్తృత ప్రచారం చేసారు. తెలంగాణ అభివృద్ధి కొనసాగాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ గౌరవం నిలబెట్టాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో వరంగల్ మాజీ జడ్పీ చేర్మెన్ మారపల్లి సుదీర్ కుమార్, మాజీ మున్సిపల్ చెర్మన్ రాజేశ్వర్ రావు , ఆయా వార్డుల ప్రజలు, బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రేగుపండ్లు రుచితో పాటు ఆరోగ్యానికి ఔషధం



**డెస్క్,** గ్రామీణ జీవనంలో రేగుపండ్ల ప్రత్యేక స్థానం తెలుగు రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల్లో చలికాలం రాగానే రేగుపండ్ల సందడి మొదలవుతుంది. చిన్నప్పటి జ్ఞాపకాలతో ముడిపడిన ఈ పండ్లు ఇప్పటికీ పెద్దలు పిల్లలు అందరికీ ఇష్టమైనవే. సహజంగా అడవుల్లో, పొలాల అంచుల్లో పెరిగే రేగు చెట్లు తక్కువ సంరక్షణతోనే పండ్లను ఇస్తాయి. తక్కువ ధరకు లభించే ఈ పండు పోషకాలతో నిండినదిగా నిపుణులు చెబుతున్నారు.పోషక విలువలతో ఆరోగ్యానికి మేలు రేగుపండ్లలో విటమిన్□సి, విటమిన్□ఏ, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయని చెబుతున్నారు. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలు రాకుండా ఉండేందుకు రేగుపండ్లు మేలు చేస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే శరీరానికి తక్షణ శక్తిని అందించే సహజ పండుగా ఇది గుర్తింపు పొందింది.పరిమితిలో తీసుకుంటేనే పూర్తి లాభం ఎంతో మేలు చేసే రేగుపండ్లను అతిగా తినడం మాత్రం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా తింటే కొందరిలో కడుపు నొప్పి, గ్యాస్ వంటి సమస్యలు రావచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా పండ్లు బాగా పక్వమైనవే తినాలని, ఉప్పు, కారం అధికంగా కలిపి తినకపోవడం మంచిదని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సమతుల్య ఆహారంలో భాగంగా రేగుపండ్లు తీసుకుంటే రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆలోవేర ఆరోగ్యం, అందానికి సహజ ఔషధం



**డెస్క్,** ప్రాచీన కాలం నుంచే ఆలోవేర వినియోగం ఆలోవేర మొక్కను ప్రాచీన కాలం నుంచే ఔషధ మొక్కగా ఉపయోగిస్తున్నారని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో సులభంగా పెంచుకోగలిగే ఈ మొక్క ఆరోగ్యం, అందం రెండింటికీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. గుజ్జుతో నిండిన ఆలోవేర ఆకులు సహజ చికిత్సగా పనిచేస్తాయని, అందుకే నేటి రోజుల్లో కూడా ఆలోవేర ఆధారిత ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు.చర్మ ఆరోగ్యానికి ఆలోవేర మేలు ఆలోవేర జెల్‌లో ఉన్న సహజ తేమ గుణాలు చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడతాయని చర్మ వైద్యులు చెబుతున్నారు. మొటిమలు, చర్మ మంటలు, ఎండ వల్ల వచ్చే మచ్చలు తగ్గడంలో ఇది ఉపశమనంగా మారుతుందని పేర్కొంటున్నారు. ఆలోవేరను నేరుగా చర్మంపై రాసుకుంటే చల్లదనం కలిగి, చర్మానికి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు అంటున్నారు. అందుకే కాస్మెటిక్ రంగంలో ఆలోవేరకు ప్రత్యేక స్థానం ఏర్పడిందని చెబుతున్నారు.జుట్టు, జీర్ణక్రియపై ప్రభావం ఆలోవేర జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తల చర్మంపై ఆలోవేర జెల్ రాసుకుంటే పొడిబారుదల తగ్గి, చుండ్రు సమస్య తగ్గుతుందని సూచిస్తున్నారు. జుట్టు వేర్లు బలపడటంలో కూడా ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అలాగే పరిమితంగా ఆలోవేర జ్యూస్ తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడి, కడుపు సమస్యలు తగ్గుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.వినియోగంలో జాగ్రత్త అవసరం ఆలోవేర సహజ ఔషధమైనప్పటికీ, అతిగా లేదా తప్పు విధానంలో వినియోగించడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆలోవేరను తినే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. చర్మంపై ఉపయోగించే సమయంలో కూడా అలర్జీ ఉందా లేదా ముందుగా పరీక్షించుకోవాలని చెబుతున్నారు. సరైన మోతాదులో, సరైన విధానంలో ఆలోవేరను వినియోగిస్తే ఆరోగ్యం, అందం రెండింటికీ ఇది సహజ వరంగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# రోజులో వైట్ రైస్ ఎంత తినాలి?



**డెస్క్,** తెలుగు భోజనంలో వైట్ రైస్ స్థానం తెలుగు రాష్ట్రాల్లో వైట్ రైస్ (తెల్ల బియ్యం అన్నం) ప్రధాన ఆహారంగా కొనసాగుతోంది. ఉదయం నుంచి రాత్రి వరకు అన్నమే భోజనంగా తీసుకునే అలవాటు చాలామందిలో ఉంది. అయితే జీవనశైలి మార్పులు, శారీరక కదలికలు తగ్గడం వల్ల అన్నం పరిమాణంపై జాగ్రత్త అవసరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని, కానీ ఎంత తినాలి అన్నదే ముఖ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. రోజుకు ఎంత మోతాదు సరిపోతుంది?సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న పెద్దవారికి రోజుకు 1½ నుంచి 2 కప్పుల వరకు ఉడికించిన వైట్ రైస్ సరిపోతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇది మధ్యాహ్నం, రాత్రి భోజనంగా విభజించుకుని తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారు కొంచెం ఎక్కువగా తీసుకోవచ్చని, కూర్చునే ఉద్యోగాలు చేసే వారు మాత్రం మోతాదును తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఒక భోజనంలో 1 కప్పు (సుమారు ఒక గిన్నె) అన్నం మించకుండా ఉండటం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతున్నారు.షుగర్, బరువు ఉన్నవారు జాగ్రత్త షుగర్ ఉన్నవారు లేదా బరువు అధికంగా ఉన్నవారు వైట్ రైస్‌ను మరింత పరిమితంగా తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వైట్ రైస్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అలాంటి వారు అరకప్పు నుంచి మూడు వంతుల కప్పు వరకు మాత్రమే అన్నం తీసుకుని, ఎక్కువగా కూరగాయలు, పప్పులు, ఆకుకూరలు భోజనంలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు. వీలైతే బ్రౌన్ రైస్ లేదా మిల్లెట్స్‌ను కూడా ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చని చెబుతున్నారు.అన్నంతో పాటు ఏమి తింటున్నామన్నదీ ముఖ్యం ఎంత అన్నం తింటున్నామన్నదే కాదు, దానితో పాటు ఏమి తింటున్నామన్నదీ ముఖ్యమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అన్నంతో పాటు పప్పు, కూరగాయలు, పెరుగు, కూరలు సరైన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయని సూచిస్తున్నారు. కేవలం అన్నమే ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుదల, అలసట వంటి సమస్యలు రావచ్చని హెచ్చరిస్తున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా, పరిమిత మోతాదులో వైట్ రైస్ తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే సంప్రదాయ భోజనాన్ని ఆస్వాదించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రూ 160000 దిగువకు బంగారం రూ 30000 తగ్గిన వెండి ధర




**హైదరాబాద్** బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయి. ఈ వారం ప్రారంభంలో భారీగా క్షీణించిన బంగారం ధరలు మధ్యలో రెండు రోజుల పాటు పెరిగాయి. అయితే గురువారం మళ్లీ తగ్గుముఖం పట్టాయి. నిన్న భారీగా పెరిగిన పసిడి ధర ఈరోజు దాదాపు అదే స్థాయిలో పడిపోయింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ 159680గా నమోదైంది. అలాగే పది గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 141550 పలికింది. మధ్యాహ్నం సమయంలో పసిడి ధరలో దాదాపు రూ 6600 మేర తగ్గుదల నమోదైంది. వెండి ధర కూడా భారీగా పడిపోయింది. నిన్నటితో పోలిస్తే కిలో వెండి ధర రూ 30000 తగ్గి రూ 269000కు చేరుకుంది. ఇటీవల పెళ్లిళ్ల సీజన్ డిమాండ్ కారణంగా పెరిగిన వెండి ధరలు ఒక్కసారిగా తగ్గడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇతర నగరాల్లో కూడా బంగారం ధరలు తగ్గాయి. బెంగళూరులో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ 159560గా, చెన్నైలో రూ 162680గా, ఢిల్లీలో రూ 159730గా, కోల్‌కతాలో రూ 159570గా, ముంబైలో రూ 159590గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా విలువైన లోహాల ధరలు క్షీణించాయి. ప్రపంచ పరిణామాలు, పెట్టుబడిదారుల లాభాల స్వీకరణ కారణంగా బంగారం, వెండి ధరలపై ఒత్తిడి కొనసాగుతోందని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## వరుస లాభాలకు బ్రేక్ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



**హైదరాబాద్** దేశీయ స్టాక్ మార్కెట్లలో మూడు రోజులుగా కొనసాగిన లాభాల జోరుకు గురువారం బ్రేక్ పడింది. అంతర్జాతీయ పరిణామాలపై స్పష్టత లేకపోవడం, విదేశీ పెట్టుబడుల ప్రవాహంపై మదుపరులు వేచి చూసే ధోరణి అవలంబించడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 503 పాయింట్లు నష్టపోయి 83313 వద్ద స్థిరపడింది. అదే సమయంలో నిఫ్టీ 113 పాయింట్లు తగ్గి 25642 వద్ద ముగిసింది. మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. బ్రాడర్ మార్కెట్లలో కూడా పతనం కొనసాగింది. మిడ్‌క్యాప్ సూచీ 0.28 శాతం నష్టపోగా, స్మాల్‌క్యాప్ సూచీ 1.29 శాతం మేర తగ్గింది. చిన్న, మధ్యతరహా షేర్లలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించారు. రంగాల వారీగా చూస్తే ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. అయితే మిగిలిన అన్ని రంగాల షేర్లు డల్‌గా కదిలాయి. ముఖ్యంగా మెటల్ రంగ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఐటీ, ఆటో రంగాల్లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇటీవల భారీగా పెరిగిన షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మార్కెట్ పతనానికి కారణమైంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలపై స్పష్టత రావాలని పెట్టుబడిదారులు ఎదురుచూస్తుండటంతో మార్కెట్‌లో అనిశ్చితి వాతావరణం నెలకొంది. నిఫ్టీకి 25580 నుంచి 25600 స్థాయిల వద్ద మద్దతు లభించినప్పటికీ, సూచీ పరిమిత శ్రేణిలోనే కదలాడిందని నిపుణులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో మార్కెట్ దిశ అంతర్జాతీయ సంకేతాలపై ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దేశవ్యాప్తంగా నిలిచిపోనున్న క్యాబ్, ఆటో సేవలు



**హైదరాబాద్** మన నిత్య జీవితంలో ఓలా, ఉబర్, రాపిడో వంటి యాప్‌లు కీలక భాగంగా మారిపోయాయి. ఆఫీసుకెళ్లాలన్నా, అత్యవసరంగా ఎక్కడికైనా వెళ్లాలన్నా మొబైల్‌లో రైడ్ బుక్ చేసుకోవడం అలవాటైపోయింది. అయితే ఈ సేవలను అందిస్తున్న గిగ్ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 7న దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చారు. ఈ నిరసనను 'ఆల్ ఇండియా బ్రేక్‌డౌన్'గా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫారమ్ వర్కర్స్ యూనియన్‌తో పాటు పలు కార్మిక సంఘాలు ఈ నిరసనలో పాల్గొంటున్నాయి. అగ్రిగేటర్ సంస్థలు ఛార్జీలను తమకు నచ్చినట్లుగా నిర్ణయిస్తూ డ్రైవర్ల ఆదాయాన్ని తగ్గిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదని యూనియన్ నేతలు అంటున్నారు. కనీస బేస్ ఫేర్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్ణయించాలని, ప్రైవేట్ వాహనాలను వాణిజ్య ప్రయోజనాలకు వాడటాన్ని కఠినంగా అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసనలో భాగంగా ఫిబ్రవరి 7న సుమారు ఆరు గంటల పాటు డ్రైవర్లు యాప్‌లను ఆఫ్ చేసి సేవలు నిలిపివేయనున్నారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని యూనియన్‌లు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విమానాశ్రయాలకు వెళ్లే వారు ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తున్నారు. భారత్‌లో గిగ్ వర్కర్ల సంఖ్య ఏటా పెరుగుతున్నప్పటికీ వారి ఆదాయాల్లో స్థిరత్వం లేదని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు పెరగడంతో డ్రైవర్లకు చేతిలో మిగిలే మొత్తం చాలా తక్కువగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## హైదరాబాద్‌లో ఆపిల్ రిటైల్ స్టోర్ ఉద్యోగ నియామకాలు



**హైదరాబాద్** టెక్ దిగ్గజం ఆపిల్ భారతదేశంలో తన రిటైల్ విస్తరణను వేగవంతం చేస్తోంది. కంపెనీ కెరీర్స్ పోర్టల్‌లో తాజాగా కనిపించిన ఉద్యోగ ప్రకటనల ప్రకారం హైదరాబాద్‌లో కొత్త రిటైల్ స్టోర్ ప్రారంభానికి ఆపిల్ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే స్టోర్ లీడర్, సీనియర్ మేనేజర్, జీనియస్ వంటి కీలక పోస్టుల కోసం నియామక ప్రక్రియను ప్రారంభించింది. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ కేంద్రంగా మారుతున్న నేపథ్యంలో ఇటుక మోర్టార్ స్టోర్ ఏర్పాటు చేయడం ఆపిల్‌కు వ్యూహాత్మక నిర్ణయంగా భావిస్తున్నారు. సాధారణంగా ఒక స్టోర్ ప్రారంభానికి ముందే ఏడాది కాలం ముందు నియామకాలు చేపడుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఆపిల్ రిటైల్ స్టోర్ 2027 ప్రారంభంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో వచ్చే నెలలో ముంబైలో మరో ఆపిల్ స్టోర్‌ను ప్రారంభించేందుకు కంపెనీ సిద్ధమవుతోంది. ఇటీవల నోయిడాలో కొత్త స్టోర్ ప్రారంభించిన కొద్ది నెలలకే ఈ విస్తరణకు పూనుకోవడం భారత్ మార్కెట్‌పై ఆపిల్ దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తోంది. భారతదేశంలో తన రిటైల్ నెట్‌వర్క్‌ను విస్తరించడం ద్వారా కస్టమర్లకు నేరుగా సేవలు అందించడమే లక్ష్యంగా కంపెనీ ముందుకు సాగుతోంది

## బ్లైండ్ పాత్ర చేస్తున్నానని లీక్ చేసిన ఆనంద్ దేవరకొండ..




**హైదరాబాద్** యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. టవర్‌లో ఎపిక్, తక్షకుడు వంటి ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఆయన ఇటీవల 'శ్రీ చిదంబరం గారు' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా తన రాబోయే సినిమాలో చేస్తున్న పాత్రపై ఆనంద్ చేసిన కామెంట్స్ అభిమానుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ ఈవెంట్‌లో మాట్లాడుతూ ఆనంద్ దేవరకొండ, తక్షకుడు సినిమాలో తాను బ్లైండ్ పాత్ర చేస్తున్నానని వెల్లడించారు. ఈ పాత్ర కోసం షూటింగ్ ప్రారంభించిన రెండు రోజుల్లోనే తనకు తలనొప్పి వచ్చిందని తెలిపారు. అసలు మెల్లకన్ను పెట్టకపోయినా, ఎవరికీ నేరుగా ఐ కాంటాక్ట్ ఇవ్వకుండా నటించడం చాలా కష్టంగా అనిపించిందని చెప్పారు. ఈ రోల్ తనకు ఫిజికల్‌గా, మెంటల్‌గా చాలానే ఛాలెంజింగ్‌గా మారిందని ఆనంద్ వ్యాఖ్యానించారు. అదే సందర్భంలో 'శ్రీ చిదంబరం గారు' సినిమాలో హీరోగా నటించిన వంశీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తొలి చిత్రంలోనే మెల్లకన్ను సమస్యతో బాధపడే యువకుడి పాత్రను ఎంచుకోవడం గొప్ప ధైర్యమని కొనియాడారు. టీజర్ చూసినప్పటి నుంచే వంశీ పర్ఫార్మెన్స్ తనను ఆకట్టుకుందని, మొదటి సినిమాకే ఇంత ఛాలెంజింగ్ రోల్ చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆనంద్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలతో తక్షకుడు సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. బ్లైండ్ పాత్ర కోసం ఆయన పడుతున్న శ్రమపై అభిమానులు సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. షూటింగ్ ప్రారంభ దశలోనే ఇంత కష్టం అనిపిస్తే, సినిమా పూర్తయ్యే సరికి ఆయన ఎంతగా ఈ పాత్రలో లీనమవుతాడో అంటూ చర్చించుకుంటున్నారు. మరోవైపు 'శ్రీ చిదంబరం గారు' చిత్రంలో వంశీ నటనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తొలి సినిమాతోనే విభిన్నమైన పాత్రను ఎంచుకోవడం అతనికి మంచి గుర్తింపును తీసుకురావొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మరోసారి లాయర్ అవతారంలో తాప్సీ..





**హైదరాబాద్** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ తాప్సీ పన్ను మరోసారి తన శక్తివంతమైన నటనతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రముఖ దర్శకుడు అనుభవ్ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'అస్సీ'లో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా ఫిబ్రవరి 20న థియేటర్లలో విడుదల కానుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌ను చూస్తే తాప్సీ మరోసారి లాయర్ పాత్రలో కనిపించబోతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. గతంలో 'ముల్క్' చిత్రంలో ఆమె చేసిన న్యాయవాది పాత్రకు మంచి ప్రశంసలు వచ్చిన సంగతి తెలిసిందే. 'అస్సీ'లోనూ మహిళలపై జరుగుతున్న నేరాలపై పోరాడే ధైర్యవంతమైన న్యాయవాదిగా ఆమె నటిస్తోంది. దేశంలో ప్రతిరోజూ సుమారు 80 మంది మహిళలు లైంగిక దాడులకు గురవుతున్నారనే అంశాన్ని కథాంశంగా తీసుకుని ఈ కోర్ట్‌రూమ్ డ్రామాను తెరకెక్కించారు. బాధిత మహిళలకు న్యాయం అందించేందుకు న్యాయవ్యవస్థలో జరిగే పోరాటాన్ని ఈ సినిమా బలంగా చూపించబోతోందని ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. అనుభవ్ సిన్హా □ తాప్సీ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'ముల్క్', 'థప్పడ్' చిత్రాలు సామాజిక అంశాలతో ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కాంబోలో ఇది మూడో సినిమా కావడంతో 'అస్సీ'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నసీరుద్దీన్ షా, రేవతి, కని కుస్రుతి, మనోజ్ పహ్వా వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సామాజిక చైతన్యాన్ని కలిగించే కథ, కోర్ట్‌రూమ్ డ్రామా ఎలిమెంట్స్, తాప్సీ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ కలయికతో 'అస్సీ' మరోసారి ప్రేక్షకులను ఆలోచింపజేసే చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## భారత్‌తో పాక్ మ్యాచ్ ఆడదు: షెహబాజ్



**కొలంబో** టీ20 ప్రపంచ కప్ 2026 సందర్భంగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటించారు. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదనేదే తమ నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15న కొలంబోలో భారత్□పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది భారత్‌లో భద్రతా కారణాల వల్ల తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ కోరగా, అందుకు ఐసీసీ అంగీకరించలేదు. దీంతో బంగ్లాదేశ్ టోర్నీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. వారి స్థానంలో స్కాట్లాండ్ జట్టును చేర్చారు. ఐసీసీ నిబంధనల ప్రకారం షెడ్యూల్ చేసిన మ్యాచ్‌కు ఒక జట్టు మైదానంలోకి రాకపోతే ప్రత్యర్థి జట్టుకు వాకోవర్ లభిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే, భారత్ ఆడకుండానే 2 పాయింట్లు సాధించనుంది. ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని తీసుకొచ్చే మ్యాచ్‌లలో భారత్□పాకిస్థాన్ పోరు ఒకటి. అలాంటి మ్యాచ్ రద్దు కావడం వల్ల బ్రాడ్‌కాస్టర్లు, ఐసీసీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటికే పాక్ జట్టు శ్రీలంక చేరుకున్నప్పటికీ, ఫిబ్రవరి 15న వారు భారత్‌తో మైదానంలోకి దిగుతారా లేదా అన్నది ఇంకా ఉత్కంఠగానే ఉంది. పాకిస్థాన్ మ్యాచ్‌కు హాజరుకాకపోతే ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని సమాచారం. దాంతో పాక్ క్రికెట్ బోర్డుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం కూడా ఉందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

## ఆరోజు కొలంబో వెళ్తాం పాకిస్థాన్‌తో ఆడేందుకు మేము సిద్ధమే..!



**కొలంబో** ఐసీసీ ఈవెంట్లలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దాయాదుల మధ్య నువ్వానేనా అన్నట్లు సాగే పోరాటాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు స్టేడియాలకు పోటెత్తుతుంటారు. అయితే పదో సీజన్ టీ20 ప్రపంచకప్‌లో ఇండో□పాక్ మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. లీగ్ దశలో టీమిండియాతో ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడంతో ఫిబ్రవరి 15న జరగాల్సిన దాయాదుల సమరం ఉంటుందా? లేదా? అన్న సందేహాలు అభిమానులను కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పందించాడు. తాము పాకిస్థాన్‌తో ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని, మ్యాచ్ నుంచి తప్పుకోవాలన్న ఆలోచన భారత జట్టుకు లేదని స్పష్టం చేశాడు. మరో రెండు రోజుల్లో భారత్, శ్రీలంక సంయుక్త వేదికగా టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇప్పటికే వార్మప్ మ్యాచ్‌లతో స్టేడియాల్లో సందడి నెలకొనగా, మెగా టోర్నీలో ఇండో□పాక్ మ్యాచ్ ఉంటుందా? లేదా? అన్నది ఇంకా స్పష్టత రాలేదు. లీగ్ దశలో ఫిబ్రవరి 15న భారత్‌తో తలపడబోమని పాక్ ప్రభుత్వం, వారి కెప్టెన్ సల్మాన్ అఘా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై బీసీసీఐ స్పందిస్తూ తాము ఐసీసీ నిబంధనలను పాటిస్తామని స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఫిబ్రవరి 15న కొలంబోకు వెళ్లి మ్యాచ్ కోసం సిద్ధంగా ఉంటుందని తెలిపింది. ఇదే విషయాన్ని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా మీడియాతో మాట్లాడిన సందర్భంగా పునరుద్ఘాటించాడు. "మేము చాలా స్పష్టంగా ఉన్నాం. పాకిస్థాన్‌తో ఆడబోమని మేము ఎప్పుడూ అనలేదు. వాళ్లే బాయ్‌కాట్ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మా ప్రయాణ ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొలంబోకు కచ్చితంగా వెళ్తాం. లీగ్ దశ తొలి మ్యాచ్‌లో యూఎస్‌ఏ, కెనడాతో ఆడిన తర్వాత కొలంబోకు చేరుకుంటాం" అని సూర్య పేర్కొన్నాడు. ఇటీవల ఫామ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో వరుసగా మూడు అర్ధ శతకాలు సాధించి మంచి టచ్‌లో ఉన్నాడు. తన బ్యాటింగ్‌తో ప్రత్యర్థులకు గట్టి హెచ్చరికలు పంపిస్తున్నాడు. ఇక ఇండో□పాక్ మ్యాచ్ విషయంలో బీసీసీఐ వైఖరి కూడా స్పష్టంగానే ఉంది. షెడ్యూల్ ప్రకారం భారత జట్టు కొలంబో స్టేడియానికి వెళ్లి మైదానంలో హాజరు అవుతుందని, పాక్ జట్టు రాకపోతే అంపైర్లు, రిఫరీలు మ్యాచ్ రద్దు చేసినట్లు ప్రకటించేంత వరకూ భారత ఆటగాళ్లు మైదానంలోనే ఉంటారని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. దాయాదుల సమరం జరగకపోతే కోట్లాదిమంది క్రికెట్ అభిమానులకు అది పెద్ద నిరాశగా మారనుంది. అయితే భారత్ మాత్రం ఎలాంటి వెనుకడుగు వేయకుండా, ఐసీసీ ప్రోటోకాల్స్ ప్రకారం మైదానానికి వెళ్లి మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉంటుందని మరోసారి స్పష్టమైంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com